




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
ఆదివారం 14 డిసెంబర్ 2025 పేజీలు 8




# మలి విడత పోరుకు రెడీ..

- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం
- 30 సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్
- సున్నితమైన కేంద్రాల్లో 35 మంది మైక్రో అబ్జర్వర్లు
- 13 సర్పంచ్ స్థానాలు, 232 వార్డు స్థానాలు ఏకగ్రీవం
- 165 సర్పంచ్, 1306 వార్డు స్థానాలకు ఎన్నికలు
- సర్పంచ్ బరిలో 499, వార్డు బరిలో 3508 మంది అభ్యర్థులు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) : నేడు జరగనున్న రెండో విడత ఎన్నికలకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకు కౌంటింగ్ నిర్వహించనున్నారు. అనంతరం ఫలితాలను వెల్లడించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి మౌళిక సదుపాయాలను మిగతా 2లో



## బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలోనే ఇర్విన్ గ్రామపంచాయతీ సమగ్రాభివృద్ధి

- ఇర్విన్ బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బద్ది నర్సింహ్మాకు మద్ధతుగా ముమ్మరంగా ఇంటింటి ప్రచారం
- బ్యాట్ గుర్తుకు ఓటువేసి బద్ది నర్సింహ్మాను సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలకు బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకుల వినతి

2లో












# మలి విడత పోరుకు రెడీ...



**మొదటిపేజీ తరువాయి...**

కల్పించారు. రెండో విడతలో చేవెళ్ల, కందుకూరు డివిజన్‌లోని 178 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మొయినాబాద్ మండలం మినహా మిగతా ఆరు మండలాల్లో మొత్తం 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. అందులో ఎనమిది సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు సభ్యులు మొత్తం ఏకగ్రీవం అయ్యాయి. ఉప సర్పంచ్, సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేశారు. మిగిలిన 165 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 499 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అలాగే 1540 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 232 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 1306 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 3,508 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 2,003 మంది పీవోలు, 2588 మంది ఓపీవోలు, 55 మంది జోనల్ అధికారులు, 21 మంది ఎఫ్ఎస్టీలు, మరో 21 మంది ఎస్ఎస్టీలు, ఫేస్-2లో స్టేజ్-1 అధికారులు 70 మంది, సేజీ-2లో 230 మంది అధికారులు విధుల్లో పాల్గొంటున్నారు. అలాగే 21 మంది మండల స్థాయి పర్యవేక్షకులు, 22 మంది ఎసీసీసీ బృందం సభ్యులు విధులు నిర్వహిస్తున్నారు. వ్యవయ బృందాలు, (ఏఈవోలు) 21 మంది పాల్గొన్నారు. సున్నితమైన పోలింగ్ స్టేషన్లకు 35 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు 30 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

**చన్వెల్లిలో ఒకే వార్డు ఎన్నికలు..**

చేవెళ్ల మండలం చన్వెల్లిలో సర్పచ్ స్థానం ఏకగ్రీవం అయ్యింది. ఈ గ్రామ పంచాయతీ పరిధిలోని మొత్తం 10 వార్డు ఉండగా అందులో 9 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా 8వ వార్డు జనరల్‌కు రిజర్వ్‌కు కేటాయించారు. జనరల్ స్థానంలో ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎస్సీ అభ్యర్థి బేగరి సుధాకర్‌తో పాటు ఓసీ అభ్యర్థి పి. దీపక్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఇరువురు అభ్యర్థులు హోరాహోరీగా తలపడుతున్నారు. ఈ వార్డు స్థానానికి నేడు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

**ఎన్నికలు సజావుగా నిర్వహించాలి: డీఈవో సుశీందర్‌రావు**

ఎన్నికలు సజావుగా నిర్వహించాలని డీఈవో సుశీందర్‌రావు అన్నారు. చేవెళ్ల, షాబాద్ డిస్ట్రిబ్యూటర్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల నియమావళికి అనుగుణంగా ఎన్నిల సిబ్బంది నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలకు చోటువివ్వదని ఆయన సూచించారు.

2వ విడతలో ఎన్నికలు జరిగే సర్పంచ్ స్థానాలు, ఏకగ్రీవం, పోటీలో ఉన్నఅభ్యర్థులు

| మండలం | మొత్తం స్థానాలు | ఏకగ్రీవమైన సర్పంచ్ స్థానాలు | ఎన్నికలు జరిగేవి | పోటీలో ఉన్న అభ్యర్థులు |
|---|---|---|---|---|
| ఆమనగల్లు | 13 | 01 | 12 | 41 |
| చేవెళ్ల | 25 | 02 | 23 | 70 |
| కడ్తాల్ | 24 | 04 | 20 | 63 |
| మొయినాబాద్ | 19 | 0 | 19 | 59 |
| షాబాద్ | 41 | 01 | 40 | 112 |
| శంకర్‌పల్లి | 24 | 02 | 22 | 66 |
| తలకొండపల్లి | 32 | 03 | 29 | 88 |
| మొత్తం | 178 | 13 | 165 | 499 |

2వ విడతలో ఎన్నికలు జరిగే వార్డులు, ఏకగ్రీవమైనవి, పోటీలో ఉన్న అభ్యర్థులు

| మండలం | మొత్తం వార్డు స్థానాలు | ఏకగ్రీవమైన స్థానాలు | ఎన్నికలు జరిగేవి | పోటీలో ఉన్న అభ్యర్థులు |
|---|---|---|---|---|
| ఆమనగల్లు | 112 | 20 | 92 | 279 |
| చేవెళ్ల | 218 | 35 | 183 | 469 |
| కడ్తాల్ | 210 | 52 | 158 | 453 |
| మొయినాబాద్ | 166 | 09 | 157 | 434 |
| షాబాద్ | 352 | 45 | 305 | 794 |
| శంకర్‌పల్లి | 210 | 22 | 188 | 463 |
| తలకొండపల్లి | 272 | 49 | 223 | 616 |
| మొత్తం | 1540 | 232 | 1306 | 3508 |






## రెండో విడతలో... 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): రంగారెడ్డి జిల్లాలో రెండో విడతలో 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అత్యధికంగా 4 స్థానాలు కడ్గాల్ మండలంలోనే ఉన్నాయి. ఆమనగల్లు, షాబాద్ మండలాల్లో ఒక్కో స్థానం ఏకగ్రీవం కాగా చేవెళ్ల, శంకర్‌పల్లి మండల్లాలో రెండుచొప్పున సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. కడ్తాల మండలం తర్వాత స్థానంలో తలకొండపల్లి ఉంది. ఈ మండలంలో 3 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. సర్పంచ్ స్థానాల పరిస్థితి ఇలా ఉండగా వార్డు స్థానాల విషయంలో రెండో విడతలో 232 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. రెండు వేల జనాభాలోపు ఉన్న వాటిలో రూ. 5 లక్షలు, 2-5 వేల మధ్య ఉంటే రూ.10లక్షలు, 5-10 వేల మధ్య ఉన్నవాటికి రూ.15 లక్షలు నజరానా ప్రకటించారు.



పర్వేద సుష్మా మల్లేష్, చేవెళ్ల మండలం, మీర్జాగూడ గ్రామ పంచాయతీ

2వ విడతలో..
ఏకగ్రీవ సర్పంచ్‌ల వివరాలు..

| మండలం | ఏకగ్రీవం |
|---|---|
| ఆమనగల్లు | 01 |
| చేవెళ్ల | 02 |
| కడ్తాల్ | 04 |
| మొయినాబాద్ | 0 |
| షాబాద్ | 01 |
| శంకర్‌పల్లి | 02 |
| తలకొండపల్లి | 03 |
| మొత్తం | 13 |



గుండన్నగారి ప్రభాకర్, చేవెళ్ల మండలం, చన్వెల్లి గ్రామ పంచాయతీ



సురేందర్‌గౌడ్, శంకర్‌పల్లి మండలం, పర్వేద గ్రామ పంచాయతీ



పాత్లావత్ విజయ, తలకొండపల్లి మండలం, బల్చులపల్లి తాండ గ్రామ పంచాయతీ



బల్వంత్‌రెడ్డి, శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ



పెంటయ్య, షాబాద్ మండలం, చర్లగూడ గ్రామ పంచాయతీ



విస్లావత్ చిట్టి రమేష్, కడ్తాల్ మండలం గడ్డమీది తండా గ్రామ పంచాయతీ



భానావత్ సేవ్య నాయక్, కడ్తాల్ మండలం, గాన్గుమర్ల తండా



సబావత్ జాను, కడ్తాల మండలం గోవిందాయపల్లి తండా



పాత్లావత్ లక్ష్మీ, కడ్తాల మండలం రేఖ్య తాండ గ్రామ పంచాయతీ



శ్రీలత, ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామ పంచాయతీ



గుల్ల సుధాకర్, తలకొండపల్లి మండలంమాదాయిపల్లి గ్రామ పంచాయతీ



రామవత్ సరోజ, తలకొండపల్లి మండలం కోరింతకుంట తండా

## బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలోనే ఇర్విన్ గ్రామపంచాయతీ సమగ్రాభివృద్ధి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం రెండు దఫాలుగా బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన ఇర్విన్ సర్పంచ్‌లు, వార్డుసభ్యుల హాయంలో ఉమ్మడి ఇర్విన్ గ్రామపంచాయతిలోని ఇర్విన్, రెడ్డిపురం, దిల్‌వార్‌ఖాన్‌పల్లి, రాందుగ్యాల, గాంగ్యనగర్‌తాండ తదితర తాండలు, గ్రామాలలో ప్రజలకు మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు జరిగాయని మాడ్గుల మాజీ జడ్పిటిసి పగడాల రవితేజ, ఇర్విన్ మాజీ సర్పంచ్ రాజమోని జంగయ్యయాదవ్, మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, గ్రామరైతుసమన్వయసమితి మాజీ అధ్యక్షులు జార్జిరెడ్డిలు అన్నారు. ఈ గ్రామపంచాయతి ఎన్నికల్లో ప్రజలంతా బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బద్ది నర్సింహ్మాను బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈమేరకు ఇర్విన్ గ్రామపంచాయతి బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బద్ది నర్సింహ్మా, వార్డుసభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు బావండ్లపల్లి చంద్రయ్య, కలకొండ కృష్ణయ్య, రాజమోని అర్పితశివయాదవ్,



జహేదమహ్మద్, గోరటి అరుణయాదయ్య, సయ్యద్ ఖాదర్, ఎర్కలి సత్యవతిశ్రీనివాస్, కంచుకట్ల రాము, చిందుల అంజనేయులు, కడారి అల్లాజీయాదవ్, ఎన్నమల్ల రవి, సుగూరి సురేష్, తుమ్మ లిల్లీమేరీజో జిరెడ్డిలకు మద్దతుగా బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిదులు, నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న జరిగే గ్రామపంచాయతి ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బద్ది నర్సింహ్మా, వార్డుసభ్యుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విన్నపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండె ఎల్లయ్యగౌడ్, పబ్బు యాదయ్యగౌడ్, కొప్పుల వెంకటయ్యగౌడ్, బావాజీ శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు జెల్ల శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వార్డు అభ్యర్థి మృతి



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబరు13) : మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బాటసింగారం గ్రామ పంచాయతీ పదవవాడు అభ్యర్థిగా బరిలో ఉన్న రామసాని కృష్ణారెడ్డి శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. బాటసింగారం గ్రామపంచాయతీ పరిధి కొత్తగూడా నికి చెందిన రామసాని కృష్ణారెడ్డి గతంలో వరుసగా రెండుసార్లు వార్డు మెంబర్ పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఈసారి కూడా వార్డు అభ్యర్థిగా పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి బరిలో నిలిచాడు. విధి వక్రీకరించి అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అభ్యర్థులు , వార్డు అభ్యర్థులు ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే.. అభివృద్ధి చేసి చూపుతాం

★నాగిల్లలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రత్యక్ష ఎన్నికల బరిలో ఉంటున్న తనను ప్రజలంతా ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే నాగిల్లను అన్నివిధాలుగా అభివృద్ధి చేసిచూపుతామని నాగిల్ల గ్రామపంచాయతి కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయం మొదలు ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం వరకు నాగిల్ల గ్రామాభివృద్ధి కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల హాయంలోనే జరిగిందని, ఈనెల 17న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా కత్తెర గుర్తుకు ఓట్లు వేసి తనను సర్పంచ్‌గా, వార్డుసభ్యులుగా బరిలో ఉన్న కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

ఈమేరకు నాగిల్ల గ్రామంలో శనివారం మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నేత బొజ్జ నరేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పాలకూర్ల అండాలునారాయణగౌడ్‌ల ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థినీ స్వప్నగౌడ్‌కు మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థినీ మాట్లాడుతూ ఉమ్మడి నాగిల్ల గ్రామపంచాయతిలో నాగిల్లతో పాటు ఫిరోజ్‌నగర్, కాట్రగానితాండ, కొర్రతాండల్లో అప్పటి కాంగ్రెస్ సర్పంచ్‌లు బొజ్జ నరేందర్‌రెడ్డి, పల్లేటి జంగయ్య, మాడ్గుల మాజీ వైస్ ఎంపిపి పాలకూర్ల అండాలునారాయణగౌడ్‌ల ఆధ్వర్యంలో లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నాగిల్ల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆమె వివరించారు. ఈనెల 17న జరిగే ఎన్నికల్లో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతల సహకారంతో నాగిల్ల గ్రామపంచాయతిలోని అన్నివార్డులలో అవసరమైనచోట అంతర్గత మురుగుకాల్వలు, సిసిరోడ్లు, అభివృద్ధి పనులు చేపట్టి సమస్యలు లేని గ్రామంగా నాగిల్లను తీర్చిదిద్దుతామని స్వప్నగౌడ్ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు, మద్ధతుదారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు13): రావిరాల జన్నాయిగూడ శ్రీ లక్ష్మీనరసింహ్మ స్వామి ఆలయంలో శనివారం సప్పిడి వెంక టేష్ ,శ్రీనివాస్ స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పడిపూజలో తుక్కుగూడ మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్‌లు పాల్గొన్ని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, శివకుమార్‌గౌడ్ ,స్వాములు ఆకుల రమేష్,నిమ్మ రాజేశ్వర్,సోప్పరి దర్శన్,నాగరాజు,జల్లెల రమేష్,అంజనేయులు,పుటికూర చంద్రశేఖర్‌రెడ్డి,మధుకర్, ముచ్చ యాదగిరిరెడ్డి, అంబోజి శ్రీకాంత్ యాదవ్, రమేష్ స్వామి, చెన్నయ్య,కిశోర్,బాలేష్, నరేందర్ యాదవ్,అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు గ్రామములో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ శ్రీమతి. మౌనిక శశిధర్ 119 ఓట్లతో విజయం




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(డి శం బర్:13): జిల్లేడు గ్రామములో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ శ్రీమతి మౌనిక శశిధర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మౌనిక మాట్లాడుతూ మా గ్రామములో గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అమే విమర్శించారు. మన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న మా జిల్లేడు గ్రామాన్ని దత్తత తీసు కోవలని, మండలంలో నీ ఏ గ్రామము అభివృద్ధి చేయకున్నా మా జిల్లేడు గ్రామాన్ని ఓ మోడల్ గ్రామంగా చేయాలని నేను ఎమ్మెల్యే శంకరన్న కు విజ్ఞప్తి చేస్తున్నాను అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్రం పల్లి రాజు, మసుల సత్యాయ్య, బేక్కాం గిరిధర్ గోపాల్, ఎల్లేశ్వర్, బాలయ్య, కావాలి వెంకటేశ్, కిష్టయ్య, ప్రభు, యాదయ్య, అన్ని వర్గాల పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి సర్పంచ్‌గా జెల్ల యాదయ్యగౌడ్ విజయం తథ్యం

▶▶ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమపథకాలతో గ్రామస్తులంతా కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థికి అండగా ఉంటున్నారు ▶▶ ఈనెల 17న జరిగే ఎన్నికల్లో బ్రాహ్మణపల్లిలో మరోమారు కాంగ్రెస్ అభ్యర్థిదే ఘన విజయం ▶▶ ఇంటింటి ప్రచారంలో బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిల్లో భాగంగా ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ, మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు సౌకర్యం, గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజలంతా మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతిలో కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థి జెల్ల యాదయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలోని ఈఏ ఇంటికి వెళ్ళినా ప్రజలందరు కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి జెల్ల యాదయ్యగౌడ్‌కు ఈనెల 17న జరిగే పోలింగ్‌లో ఫుట్‌బాల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపిస్తామని హామి ఇస్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం మాజీ ఉపసర్పంచ్ నారకట్ల వెంకటయ్యయాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ రాజగోని రమేష్‌యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెల్ల కొండల్‌గౌడ్, సిరగోని సత్యంయాదవ్, ఇంద్రారెడ్డి, జెల్ల పెద్ద రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, గ్రామకమిటి అధ్యక్షులు అంజియాదవ్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి సర్పంచ్ అభ్యర్థి జెల్ల యాదయ్యగౌడ్, వార్డుసభ్యులుగా బరిలో ఉన్న గ్యార వెంకటమ్మమహేందర్, కట్ట యాదయ్య, రాజమోని అనితఅంజియాదవ్, గ్యార నర్సింహ్మ, గోరటి చెన్నమ్మ తిరుపతి, కలగోని స్వాతియాదగిరిగౌడ్, గ్యార మహేష్, ఎం.డి కరీం, సిరగోని జంగయ్యయాదవ్‌లకు మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి, గ్రామాలు, తాండాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఎమ్‌సి మాజీ ఛైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతిలో ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు , సంక్షేమ పథకాలు మంజూరుచేయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# థ్యాంక్యూ.. ఆర్ అండ్ బిడిఇఇ గారూ..!

▶▶ మాడ్గుల- ఆమనగల్లు డబుల్‌రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు, పిచ్చిమొక్కలతో తరుచూ ప్రమాదాలు ▶▶ "ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతేగాని స్పందించరా " అంటూ సూర్యలో వెలువరించిన కథనంతో స్పందించిన అధికారులు ▶▶ డ్రోజర్‌తో మాడ్గుల నుండి ఆమనగల్లు రోడ్డుకిరువైపులా కంపచెట్లు, పిచ్చిమొక్కల తొలగింపు ▶▶ ఆర్ అండ్ బి అధికారుల స్పందన పట్ల వాహనదారులు, ప్రయాణీకుల్లో ఆనందం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13):మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామసమీపంలోని మదునాపూర్ గేట్ నుండి ఆమనగల్లు వరకు గత కొన్నేండ్ల కిందట నిర్మించిన డబుల్‌రోడ్డుకు ఇరువైపులా అవురుపల్లి పోచమ్మ దేవాలయంతో పాటు పలుచోట్ల కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండగా " ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతేగాని స్పందించరా సారూ " అన్న శీర్షికన సూర్య దినపత్రికలో వెలువరించిన కథనంతో ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు. ఈసందర్భంగా కథనం వెలువరించిన మరునాడే రహదారులు, భవనాల శాఖ డిఇఇ స్పందించి రహదారుల మరమ్మత్తులు, మెయింటనెన్స్‌లకు టెండర్లు పిలిచాం.. తొందరలోనే పనులు ప్రారంభిస్తామని మేజర్‌న్యూస్‌కు ఫోన్‌ద్వారా తెలిపారు. ఈ క్రమంలో టెండర్ల ప్రక్రియి అధికారులు పూర్తయి గతరెండు మూడురోజులుగా డ్రోజర్ సహాయంతో మాడ్గుల మండల కేంద్రం నుండి ఆమనగల్లు వరకు డబుల్‌రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు, పిచ్చిమొక్కల తొలగింపు పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో డబుల్‌రోడ్డు మలుపుల వద్ద, రోడ్డుకిరువైపులా ప్రమాదకరంగా మారిన కంపచెట్లను తొలగించడంతో ఈ రహదారిలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణీకులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆర్ అండ్‌బి అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. కాగా రహదారికి ఇరువైపులా ప్రమాదకరంగా మారిన కంపచెట్ల తొలగింపుకు డ్రోజర్ యంత్రాన్ని వినియోగిస్తున్నందున పలుచోట్ల హరితాహారంలో నాటి ఏపుగా పెరిగిన మొక్కలు, చెట్లు విరిగిపడుతున్నాయని, అధికారులు మొక్కలకు నష్టం కలిగించకుండ జాగ్రత్తలు పాటించాలని స్థానికులు కోరుతున్నారు.



డబుల్‌రోడ్డుకిరువైపులా కంపచెట్ల తొలగింపుతో రాకపోకలకు తీరిన ఇబ్బందులు

## కాసులబాద్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన పాల్త్య కుమార్ నాయక్‌ను ఘనంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ సన్మానం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్: (డిసెంబర్ 13) ః మండల పరిధిలోని కాసులాబద్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన పాళ్త్య కుమార్ నాయక్ ను ఎమ్మెల్యే శంకరన్న ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ధీమా రాజేష్, సీనియర్ నాయకుడు ధీమా మల్లేశ్, మంచామొని నర్సింహులు, ధీమా రామంజన్, ధీమా కృష్ణ, పల్త్య కిషన్ నాయక్, పల్త్యసుమన్ నాయక్. గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# పంచాయతీ పోరుకు ఏర్పాట్లు పూర్తి


పోలింగ్‌స్టేషన్‌కు వెళ్తున్న అధికారులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 13) ః చేవెళ్ల డివిజన్‌లో ఆదివారం నిర్వహించే పంచాయతీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నాలుగు మండలాల్లో 104 గ్రామపంచాయతీలు, 833 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల సామాగ్రితో అధికారులు, సిబ్బంది గ్రామాలకు తరలివెళ్లారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగనుంది. మధ్యాహ్నం 2గంటల తర్వాత ఆయా కేంద్రాల్లోనే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసిన అధికారులు.... ప్రతి మండలంలో గ్రామపంచాయతీలను రూట్లుగా విభజించారు. అలాగే ఇద్దరు చొప్పున జోనల్ అధికారులను నియమించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పీవో, ఒక ఏపీవోని కేటాయించారు. ఎక్కువ ఓటర్లున్న మేజర్ గ్రామపంచాయతీల్లో అదనంగా సిబ్బందిని నియమించారు. చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాల్లో ఎన్నికలు జరుగనున్న పంచాయతీల్లో 2వేల మంది పోలీసు సిబ్బందిని భద్రత చర్యలకు ఉపయోగించుకుంటున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించారు.

పంచాయతీలు, వార్డులకు తీవ్ర పోటీ

చేవెళ్ల డివిజన్ పరిధిలో 109 గ్రామపంచాయతీలు ఉండగా ఐదు చోట్ల ఏకగ్రీవంగా సర్పంచ్‌ని ఎన్నుకున్నారు. 104 గ్రామపంచాయతీల్లో 302మంది అభ్యర్థులు సర్పంచ్ బరిలో ఉన్నారు. అలాగే 946వార్డులు ఉండగా వాటిలో 111చోట్ల ఏకగ్రీవమయ్యాయి. 833వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా 2049మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. పంచాయతీల్లో సర్పంచ్, వార్డుల ఫలితాలు వెల్లడించిన తర్వాత అక్కడే ఉపసర్పంచ్ ఎన్నికల సైతం చేపట్టనున్నారు. మెజార్టీ వార్డు సభ్యులు ఎవరి వైపు మొగ్గు చూపుతారో వారిని ఉపసర్పంచ్‌గా ఎన్నిక చేయనున్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన డీసీపీ

చేవెళ్లలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూటింగ్ కేంద్రాన్ని శనివారం ఉదయం డీసీపీ యోగేష్ గౌతం పరిశీలించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాలకు తరలే వాహనాలను బందోబస్తు మధ్య తరలించారు. డీఈవో సుశీందర్‌రావు సైతం ఏర్పాట్లు పరిశీలించారు. ఎన్నికల విధులకు హాజరుకాని ఉపాధ్యాయులుంటే వారికి నోటీలసు జారీ చేయాలని స్పష్టం చేశారు. చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

చేవెళ్ల మండలంలో పంచాయతీలు, వార్డుల వివరాలు

చేవెళ్ల మండలంలో 23పంచాయతీలు, 68 సర్పంచ్ అభ్యర్థులు, 183వార్డులు, 469మంది అభ్యర్థులు, మొయినాబాద్ మండలంలో 19పంచాయతీలు, 59సర్పంచ్ అభ్యర్థులు, 157వార్డులు, 434మంది అభ్యర్థులు, షాబాద్ మండలంలో 40పంచాయతీలు, 111సర్పంచ్ అభ్యర్థులు, 305వార్డులు, 794 అభ్యర్థులు, శంకర్‌పల్లి మండలంలో 22పంచాయతీలు, 64 సర్పంచ్ అభ్యర్థులు, 188 వార్డులు, 463 అభ్యర్థులు ఉన్నారు.


బ్యాలెట్ బాక్స్‌లను తీసుకెళ్తున్న అధికారులు

## ఎన్నికల విధులలో పోలీసులు పారదర్శకంగా పనిచేయాలి : డిసిపి రాజేష్





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు విధులను పారదర్శకంగా నిర్వహించాలని శంషాబాద్ డిసిపి రాజేష్ సూచించారు. శనివారం ఆమనగల్లు మండలంలో రెండో విడత నిర్వహించే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్య వరకు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు విధులలో ఇబ్బందులు తలెత్తితే సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు విధులలో నిబద్ధత, సమయపాలన పాటించి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని చెప్పారు. సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి మద్యం, నగదు, నిషేధిత వస్తువుల రవాణా ను అరికట్టాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సిబ్బంది కృషి చేయాలని వివరించారు. సమావేశాలలో షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, ఆమనగల్లు సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ లు వెంకటేష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గెలుపుతోనే మాడ్గుల సమగ్రాభివృద్ధి

▶▶ సి.ఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మండల కేంద్రంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ▶▶ సమస్యల పరిష్కారం, మండల కేంద్రం అభివృద్ధి కొరకు కాంగ్రెస్ మద్దతు అభ్యర్థి ముదెంటి రజితదేవయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి ▶▶ కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ ముదెంటి రజితదేవయ్యగౌడ్‌కు మద్దతుగా ప్రచార ర్యాలీలో టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డిలు


కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థినీకి మద్ధతుగా ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు


ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డి, సీనియర్ నేత కొండల్‌రెడ్డిలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): మాడ్గుల గ్రామపంచాయతిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రజలంతా ఈనెల 17న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ ముదెంటి రజితదేవయ్యగౌడ్, వార్డుసభ్యులుగా బరిలో ఉన్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, మాడ్గుల మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డిలు అన్నారు. మాడ్గుల సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేకచొరవచూపి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారని, రాబోవు రోజుల్లో మాడ్గుల గ్రామపంచాయతి పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు పూర్తి కావాలంటే కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థినీ సర్పంచ్‌గా విజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు మాడ్గుల గ్రామపంచాయతిలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ ముదెంటి రజితదేవయ్యగౌడ్, వార్డుసభ్యులుగా బరిలో ఉన్న అభ్యర్థులకు మద్ధతుగా కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ సాగిన అనంతరం గ్రామపంచాయతి కూడలిలో టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కొండల్‌రెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల సహకారంతో మండల కేంద్రంలో చేపట్టే అభివృద్ధిని వివరించారు. ఈనెల 17న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా కత్తెర గుర్తుపై ఓట్లు వేసి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ ముదెంటి రజితదేవయ్యగౌడ్ , వార్డుసభ్యుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, రేవంత్‌మిత్రమండలి జిల్లా అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శరత్‌రెడ్డి, ముదెంటి కృష్ణయ్యగౌడ్, గౌని అరవింద్‌గౌడ్, అన్నెపాక కిరణ్, బావండ్లపల్లి నర్సింహ్మా, బావండ్లపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**22 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు : శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్**





శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 14) రెండవ దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేశామని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలకు గాను రెండు ఏకగ్రీవం కాగా, మిగిలిన 22 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. మొత్తం 22 మంది సర్పంచ్లు, 198 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం రోజున శంకర్పల్లిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన పంపిణీ కేంద్రం వద్ద నుండి గ్రామపంచాయతీ ఎన్నికలకు కావలసిన సామాగ్రిని మొత్తం తరలించామని అన్నారు. మండలంలో మొత్తం ఎనిమిది రూట్లలో పీవోలు 200 మంది, ఏపీవోలు 252 మంది ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మండలంలోని ఆయా గ్రామాలకు పోలింగ్ సిబ్బంది చేరుకున్నారని అన్నారు. ఎన్నికల సామాగ్రిని మరియు పోలీస్ సిబ్బందితో పాటు మొత్తం పది బస్సులలో ఆయా గ్రామాలకు తరలించినట్లు తెలిపారు. మొత్తం మండలంలో 37,798 ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 18,709 మంది, మహిళలు 19,089 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. గ్రామా లలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## జిహెచ్ఎంసి డివిజన్‌కు మంఖాల్ పేరు పెట్టాలి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు13): తుక్కుగూడ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేసిన సందర్భంగా ఇమామ్‌గూడ పేరును మార్చి మంఖాల్ గా మార్చాలని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సామ్యేల్ రాజు అన్నారు. శనివారం జిహెచ్ఎంసి కార్యాయలంలో ఇమామ్‌గూడ పేరు మార్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. మంఖాల్ మహేశ్వరం మండలంలో అతిపెద్ద రెవెన్యూ గ్రామం రెవెన్యూ కూడా ఎక్కువ ఇంతకు ముందు 30 సంవత్సరాల క్రితం ఇమాంగూడ హర్షగూడ బాసావ్‌గూడ, శ్రీనగర్ సర్దార్ నగర్ తుక్కుగూడ గ్రామాలు మంఖల్ గ్రామపంచాయతీకి అనుసంధానంగా ఉండేవి. కొత్తగా ఏర్పడిన జిహెచ్ఎంసి విలీనంలో భాగంగా ఇమామ్ గూడా పేరు పెట్టారని, మంఖాల్లో అతి పురాతనమైన బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ పోస్ట్ ఆఫీస్ ప్రీమిరీ స్కూల్ హై స్కూల్ యునాని హాస్పిటల్, కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ సిండికేట్ బ్యాంక్ మంఖాల్ , స్టేట్ గవర్నమెంట్ సెంట్రల్ గవర్నమెంట్ , శిశు సంక్షేమం సంక్షేమం భవనం కార్యాలయలు ఉన్నందున్న మంఖాల్‌ను ఇమామ్ గూడ పేరు తీసివేసి మంఖాల్ పేరు పెట్టలని ప్రభుత్వానికి వేడుకుంటున్నామని బీర్ఎస్ యూత్ అధ్యక్షుడు సామ్యేల్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు కంచుకోట చంద్రాయన్‌పల్లి

**▶▶ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు అత్యధిక మెజార్టీ ఇచ్చింది చంద్రాయన్‌పల్లి ప్రజలే**

**▶▶ బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలో ఎంపిటిసిగా, సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపాం**

**▶▶ ఈనెల 17న ప్రజలంతా బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ ఏమిరెడ్డి శారద, వార్డుసభ్యుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి: బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి**



సర్పంచ్ అభ్యర్థినీకి మద్ధతుగా ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): ఉమ్మడి కలకొండ గ్రామపంచాయతి నుండి విడిపోయి ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటుకాబడ్డ చంద్రాయన్‌పల్లి బిఆర్ఎస్‌కు కంచుకోట అని కలకొండ మాజీ ఎంపిటిసి సభ్యులు, భారత రాష్ట్రసమితి మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి అన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్ గెలుపులో చంద్రాయన్‌పల్లి ఓటర్లు కీలకభూమిక పోశించి ఆయనకు అత్యధిక మెజార్టీ ఇచ్చినట్లు ఏమిరెడ్డి వివరించారు. ఈమేరకు చంద్రాయన్‌పల్లి బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ ఏమిరెడ్డి శారద, వార్డుసభ్యులుగా బరిలో ఉన్న అభ్యర్థులకు మద్ధతుగా బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు గజ్జ వంకటేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని అన్ని కాలనీలలో మహిళలు, బిఆర్ఎస్ నాయకులు, మద్ధతుదారులతో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో బిఆర్ఎస్ మద్ధతుతో గెలుపొందిన ఎంపిటిసిగా తాను, సర్పంచ్‌గా యాదిరెడ్డిలు ప్రజలందరి సహకారంతో గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషిచేసినట్లు తెలిపారు. స్థానికంగా నివాసం ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి పాటుపడే చంద్రాయన్‌పల్లి సర్పంచ్ అభ్యర్థినీ ఏమిరెడ్డి శారదకు కత్తెర గుర్తుపై ఓట్లు వేసి, వార్డుసభ్యులుగా బరిలో ఉన్న బిఆర్ఎస్ మద్ధతు అభ్యర్థులను ఈ నెల 17న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు మెండె సరితకొండల్, పడాల యాదమ్మరాములు, సూగురు మహేష్, పడాల తానయ్య, బైకని యాదమ్మరవి, మెండె మహేష్, బైకని మల్లేష్, మంగళపల్లి అంజయ్య, పడాల బాలకిష్టమ్మచరమంద, ఎల్సని రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కసిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు గజ్జె వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు తిరుగుడు కొండల్, పడాల తానయ్య, గడిగ సత్యంగౌడ్, యం.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలో గ్రామాభివృద్ధికి చేపట్టిన కృషిని వివరిస్తున్న నేతలు

## ప్రచారంలో దూసుకుపోతున్న ములుగు అర్జున్





అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 13) : అబ్దుల్లాపూర్ మెట్ మండలం బండరావిరాల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ములుగు అర్జున్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలో శనివారం పలు వార్డుల్లో ఆయా వార్డు అభ్యర్థులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచా నిర్వహించారు. అర్జున్ ప్రచారానికి అఎఉగడుగున గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పట్టారు. యువకులు, మహిళలు, వృద్దుల వద్దకు వెళ్లిన అర్జున్ తన ఉంగరం గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని దండం పెట్టి వేడుకున్నారు. తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానన్నాడు. గ్రామ సర్పంచ్‌గా తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. తాను ఎన్నికల్లో గెలిచి సంపదించుకోవటానికి రాలేదని, గ్రామానికి సేవచేయటానికి ముందుకు వచ్చానన్నారు. తనకు ఓటువేసి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు ప్రజాసేవకుడిగా పనిచేస్తానన్నారు. ఏ ఆపద వచ్చిన ఎల్లప్పుడు తాను అందుబాటులో ఉంటానన్నాను. ఈ కార్యక్రమంలో మహేందర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయం : టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి




కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు13): మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మద్దతు ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం ఖాయామని టిపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం మహేశ్వరం గ్రామ పంచాయితిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ అభ్యర్థులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,కుమ్మరి సునీత సుధాకర్ విజయాన్ని లక్ష్యంగా చేసుకుని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారు. మహేశ్వరం మండలంలో అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుని, కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామనే ధీమా నాకు ఉంది. ఈ విజయం ఖాయం,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధికి పటిష్టమైన బాటలు పడతాయి. కేవలం కాంగ్రెస్ పాలనలోనే ప్రగతి సాధిస్తాయి అని అన్నారు. గ్రామ అభివృద్ధికి చిరునామాగా మారబోయే కాంగ్రెస్ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలిపించి, మీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. అని కోరారు. గ్రామాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ,కూన యాదయ్య, రఘుపతి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ధనరాజ్ గౌడ్, ముప్పిడి లింగా స్వామి గౌడ్,పగడాల ఎల్లయ్య,గోపాల్ రెడ్డి,దాస్రు నాయక్, రాకేష్ ,ఇమ్రాన్ అలీ,వరుణ్, సంతోష్, శ్రీధర్ గౌడ్,విప్లవ రెడ్డి, భార్గవ్,నాగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండరావిరాల గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

### సర్పంచ్ అభ్యర్థి బంగారి నర్సింగ్ రావు



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబరు13) : అబ్దుల్లాపూర్ మెట్ మండలం బండరావిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బంగారి నర్సింగ్ రావుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గ్రామంలో పలు వార్డుల్లో ఆయా వార్డు అభ్యర్థులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యువకులు, మహిళలు, వృద్దుల వద్దకు వెళ్లిన నర్సింగ్ రావు తన బాటు గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని దండం పెట్టి వేడుకున్నారు. తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి పరిస్తానన్నారు. తన గెలుపుతో గ్రామ ప్రగతికి బాటలు వేస్తానన్నారు. సర్పంచ్‌గా తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. తాను ఎన్నికల్లో గెలిచి సంపదించుకోవటానికి రాలేదని, గ్రామానికి సేవచేయటానికి ముందుకు వచ్చానన్నారు. గ్రామంలో ఎ ఒక్కరికి సమస్య వచ్చిన తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కావాడి శ్రీనివాస్ రెడ్డి, బంగారి శివ శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో హద్దు మీరి ఖర్చు చేయొద్దు

### ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏడుకొండలు

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) : ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ఖర్చు చేయాలని, హద్దు మీరి ఖర్చు చేయొద్దని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏడుకొండలు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని దండేట్కర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. పంచాయతీ ఎన్నికల్లో ఇష్టారీతిన ఖర్చు చేయవద్దని, ఎన్నికల సంఘం నిర్ణయించిన మేరకు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. 5 వేలకు పైగా జనాభా ఉన్న పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి రూ. 2.50 లక్షలు, ఐదు వేల లోపు జనాభా ఉంటే వార్డు సభ్యుడు రూ. 30 వేలు ఖర్చు చేసుకోవచ్చునన్నారు. ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోగా అభ్యర్థులు ఖర్చుల వివరాలను అధికారులకు సమర్పించాలన్నారు. ఎన్నికల ఖర్చులు చూపని అభ్యర్థులను మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేదం విధించే అవకాశాలు ఉన్నాయన్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఖర్చు చేస్తున్న వివరాలను పరిశీలకులు గమనిస్తూనే ఉంటారని తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, సీఐ మధు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న వ్యయ పరిశీలకులు ఏడుకొండలు

## పిర్జా పూర్ గ్రామ సర్పంచ్ ఎట్టిగొమ్ము నర్సింహులుకు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ఘనంగా సన్మానం

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిశం బర్:13): మండల పరిధిలోని పుర్జా పూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ ఎట్టి గోమ్ము నర్సింహులు ను షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న ఘనంగా, వార్డు సభ్యుల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు దారుణంగా మారాయి

## ఎన్నికల కమిషన్ పై నమ్మకం పోతుంది. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**నలగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు దారుణంగా మారాయని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.శనివారం నల్గొండ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామినేషన్ వేసే బిఆరెస్ అభ్యర్థులను బయ బ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుంద న్నారు. బిఆరెస్ హయాంలో ఎక్కడ రాజకీయ ఘర్షణలకు తావు లేదని,జిల్లాలో ఇద్దరు మంత్రుల పిఏ లు రోజు పోలీసులకు ఆదేశాలు ఇస్తున్నారని చెప్పారు. పోలీసులు బిఆరెస్ కార్యాలర్తలపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారు.సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజక వర్గాల్లో పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా పని చేస్తు న్నారని తెలిపారు.జిల్లాలో హెూమ్ గార్డ్ లు కూడా జిల్లా ఎస్పీ లను లెక్క చేసే పరిస్థితి లేదని,బిఆరెస్ నేతలు గెలిచిన చోట రీ కౌంటింగ్ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు.చిన్న కాపర్తి లో బిఆరెస్ కు వేసిన ఓట్లు పోలింగ్ చిట్టీలు డ్రైనేజి లలో ఉన్నాయి.బిఆరెస్ కు గ్రామ స్థాయిలో పటిష్టమైన పట్టు ఉందని,బిఆరెస్ సైన్యం వీరోచిత పోరాటం చేస్తుందని,రాబోయే ఎన్నికల్లో బిఆరెస్ అదుతే ఫలితాలు సాధించబోతుందని చెప్పారు.బిఆరెస్ పథకాలు మినహా కాంగ్రెస్ చేసింది ఏమి లేదని,మహిళలను,రైతులను బిఆరెస్ కు దూరం చేసే కుట్రలోభాగంగా అమలుకాని హామీలు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు.బిఆరెస్ పాలన లో సంక్షేమ పథకాలు ప్రపంచం ద ృష్టిని అక్కర్శించాయి.పంటల భీమా, రైతుల సంక్షేమం గాలికి వదిలేశారు.రెండు,మూడో విడత గ్రామ పంచాయితీ లలో మెరుగైన ఫలితాలు సాధిస్తాం అన్నారు.చిన్న కాపర్తి బ్యాలెట్ పేపర్ ల విషయం లో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈసీ ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే లు,కంచర్ల భూపాల్ రెడ్డి,చిరుమర్తి లింగయ్య,రెగట్టే మల్లిఖార్జున రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తండు సైదులు గౌడ్,కొండూరి సత్యనారాయణ, బొజ్జ వెంకన్న, బోనగిరి దేవేందర్,తిప్పర్తి,పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,దేప వెంకట్ రెడ్డి,రావుల శ్రీనివాస రెడ్డి,మారగోని గణేష్,గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, జమాల్ ఖాద్రి, ఊటుకూరు సందీప్ రెడ్డి,తండు నర్సింహా గౌడ్,కందుల లక్ష్మయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ ఉప సర్పంచ్ గా అవిశెట్టి మల్లేశం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని చల్మెడ గ్రామం ఉప సర్పంచ్ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పొత్తులో భాగంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అనుచరుడు, ప్రజా ఉద్యమ నాయకుడు పగిళ్ల సతీష్ నాయకత్వంలో తన సొంత గ్రామంలో పొత్తులో భాగంగా సిపిఐ సర్పంచ్ అభ్యర్థికి బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చింది.దీంతో సీపీఐ సర్పంచ్ అభ్యర్థిగా బండమీది యాదయ్య కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తన సమీప అభ్యర్థి పై ఘన విజయం సాధించారు. అనంతరం జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికలో అవిశెట్టి మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందరరేగా సిపిఐ సర్పంచ్ గెలవడంతో, ఉప సర్పంచ్ స్థానాన్ని కైలాసం చేసుకోవడంతో బిఆర్ఎస్ శ్రేణు లు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ,ఇది గ్రామ ప్రజల విజయమన్నారు. మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టం ఫలితం అన్నారు. గ్రామ సర్పంచ్ గా బండమీది యాదయ్య, ఉపసర్పంచ్ గా అవిశెట్టి మల్లేష్ ఎన్నిక కావడంతో సిపిఐ, బిఆర్ఎస్ సంబరాలు జరుపుకున్నారు. ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు ప సిపిఐ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే సన్మానం



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామ సర్పంచిగా విజయం సాధించిన కుంచాల శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా అతనిని కలిసి ఆశీర్వాదములు తీసుకున్నారు. ఈ ఈసందరరేగా గాదరి కిషోర్‌శ్రీనివాస్ రెడ్డిని సాలువాతో సన్మానించి స్వీటు తినిపించి అభినందనలు తెలిపినారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా అభివృద్ధిపనుల్లో అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు దొంగరి శ్రీనివాస్, పోగుల రామక ృష్ణారెడ్డి, కుంచాల వీరారెడ్డి, చిత్తలూరి సోమశేఖర్, మట్టిపల్లి వెంకట్, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన వెదిరె మేఘారెడ్డి



**మునుగోడు,మేజర్ న్యూస్:** కొంపెల్లి గ్రామాన్ని ఆదర్శ వంత గ్రామంగా తీర్చిదిద్దు తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ నెల 11 న జరిగిన గ్రామ పంచా యతీ సర్పంచ్ ఎన్నికల్లో కొంపల్లి గ్రామాభివ ృద్ధి కొరకు వెదిరే బ్రదర్స్ ప్యానెల్ ను బరిలో ఉంచారు. ఎన్నికల్లో వెదిరే బ్రదర్స్ ప్యానెల్ గెలుపొందిన సందరరేగా శనివారం కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి మును గోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ తన నివాసంలో కలిసి పూల బొకే అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘారెడ్డి గ్రామాభివృద్ధి కోసం ఎంఎల్ఏ ను సహాయ సహకారాలు అందించాలని కోరారు. వెంటనే స్పందించిన ఎం ఎల్ఏ సాను కూలంగా స్పందించన మీ ఆధ్వర్యంలో గ్రామాభివ ృద్ధికి తప్ప కుండా నా సహా య సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్టు మేఘారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అభివ ృద్ధికి సహకరి స్తాననిహామీఇచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదురె మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పులుకూరి పెద్దలక్ష్మయ్య కు నివాళులు




**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన పులుకూరి పెద్దలక్ష్మయ్య ఇటీవలే మ ృతిచెందారు.శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై పులుకూరి పెద్ద లక్ష్మయ్య చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించారు వారి వెంట మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కొత్త మర్రిరెడ్డి, పద్మశెట్టి కోటేశ్వరరావు, వింజం శ్రీధర్, మాచర్ల నాగరాజు, పులుకూరి పెద్ద లక్ష్మయ్య గారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

## నెమ్మని సర్పంచ్ గా కర్నాటి వెంకన్న గౌడ్



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి, మండలం నెమ్మాని గ్రామ కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్ గా కర్నాటి వెంకన్న గౌడ్ నూతనంగా ఎన్నికయ్యారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఉయ్యాల సైదులు, రూపని వెంకన్నలపై 3 16ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

## హెూరాహెూరీ ప్రచారాలు



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూరు మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో అభ్యర్థుల ప్రచారం హెూరాహెూరీ గా కొనసాగుతుంది. వివిధ గ్రామాలలో తమ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. దాచారం గ్రామంలో కర్నే జ్యోతి వీరేశం తనను గెలిపించినట్లయితే గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు, మంత్రులను, ఎంపీ, ఎమ్మెల్యేను దాచారం తీసుకొచ్చి వరాలు కురిపిస్తానని, అవకాశం ఇస్తే గ్రామాభివ ృద్ధికి అహర్నిశలు క ృషి చేస్తానని హామీ ఇస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తానని ఒక్కసారి దీవించి తనని గెలిపించాలని ఆమె గ్రామస్తులను కోరారు.

## కాంగ్రెస్ లో చేరిన కుర్రారం మాజీ సర్పంచ్



**రాజాపేట, మేజర్ న్యూస్:** మండలంలోని కుర్రారం బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ జూకంటి మమత బాలస్వామి శనివారం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ఆధ్వర్యం లో రాజపేట లో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు ఇటీవలే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు మేడి శ్రీను,ఎర్రగుంట ప్రభాకర్ ,రాపాక మౌనిక కృష?, బీఆర్ఎస్ నాయకులు చిట్యాల బిక్షపతి,పల్లపు వెంకట్ నర్సయ్య, బాల్ద శేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందరరేగా బాలస్వామి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుర్రారం చెరువు మరియు గ్రామ అభివ ృద్ధికి నిధులు కేటాయించడంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు,అభివ ృద్ధిపై ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరానని, ఎమ్మెల్యే ఐలయ్య సూచనల మేరకు గ్రామంలో పార్టీ అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు నీల నర్సయ్య, బూత్కూర్ నరసింహారెడ్డి,మిల్క్ సొసైటీ చైర్మన్ పెంటపర్తి రాజిరెడ్డి, ఎర్రగుంట సునీల్, మాజీ సర్పంచ్ బాల్ద చంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ అంజిరెడ్డి,అనిల్, దామోదర్ రెడ్డి,యూత్ అధ్యక్షులు నంద నరేష్,జూకంటి మధు ఉన్నారు.

## నరసమ్మ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం



**నార్కట్ పల్లి,మేజర్ న్యూస్ :** నార్కట్‌పల్లి మండల కేంద్రం లోని చోలేటి ప్రసాద్ తల్లి నరసమ్మ అకాల మరణం చెందినారు వారికి పూలమాలవేసి అనంతరం వారి కుటుంబ సభ్యులుపరామర్శించి ఐదు వేల రూపాయలుఆర్థికసాయం అందించిన నార్కట్ పల్లి నూతన సర్పంచ్ జేరిపోతులభరత్ గౌడు. ఈకార్యక్రమంలో మేడ బోయిన శ్రీనివాస్, కల్లూరు నాగరాజు, పాల్గొన్నారు.

## బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్:వనస్థలిపురం బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో ఏ పాక్ ఏ న్యూ ఎరా పేరిట విజ్ఞాన ప్రదర్శన జరిగింది. ఈ వేడుకలకు అతిథులుగా బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్స్ కె. శ్రీ కాంత్‌రెడ్డి, శ్రీమతి కె. రూపారెడ్డి, కె. కౌశిక్‌రెడ్డి బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్. కల్వవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థులు వివిధ అంశాలకు సంబంధించిన నమూనాలకు ఈ ప్రదర్శనలో ప్రదర్శించి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థులలో సృజనాత్మకతను, విషయ పరిజ్ఞానాన్ని మేధాసంపత్తిని ఇనుమడింప చేస్తాయని తెలిపారు. అంతేకాకుండా నాగరికత మన జీవనాన్ని ఎలా మార్చాలో చెబుతుంది. సంస్కృతి మనం ఎలా జీవించాలో నేర్పిస్తుంది అన్నారు. ఈ విజ్ఞాన ప్రదర్శన ద్వారా కొత్త విజ్ఞానం తో సరికొత్త యుగానికి ఆహ్వానం పలుకుదాం అని పేర్కొన్నారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో తమ ప్రతిభాపాటవాలను చూపించిన విద్యార్థులను ముఖ్య అతిథులు ప్రశంసించారు. వీరికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను, అడ్మిన్ బృందాన్ని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను వారు అభినందించారు.

# ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

★ కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపిస్తే మరింత అభివృద్ధి ★ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి





మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) : ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నోముల, ఆరుట్ల గ్రామాలలోని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలలోని పేద ప్రజల అభివృద్ధిని విస్మరించిందన్నారు. గత ప్రభుత్వంలో సర్పంచ్‌లను అప్పటి ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కేవలం అభివృద్ధి మాటున అందిన కాడికి దోచుకున్నారే తప్పా గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక పథకాలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామంలో అభివృద్ధి కొనసాగుతుందని, మీరు గెలిచి వస్తే నేను అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థులు మొకిళ్ల లక్ష్మి, అనిత, పిఏసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్దన్ రెడ్డి, వల్లూరి ముత్యమయ్య, ఆంజనేయులు, పల్లాటి రవీందర్, జైపాల్ రెడ్డి, రాజేష్, సికిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) రెండో విడత ఆమనగల్లు మండలం లో ఆదివారం నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఆమనగల్లు మండలంలో 13 గ్రామ పంచాయతీలకు గాను ఒక గ్రామ పంచాయతీ కోనాపూర్ సర్పంచ్ స్థానం ఏకగ్రీవం కాగా 12 గ్రామపంచాయతీ లలో నిర్వహించే సర్పంచ్ స్థానాలకు 40 మంది అభ్యర్థులు, 92 వార్డు లకు 258 అభ్యర్థులు బరిలో ఉన్నారు. మండలంలో ఎన్నికల నిర్వహణ గాను రెండు జోన్ లలోఇద్దరు జోనల్ అధికారులు శ్రీనివాస్ గౌడ్, అభిషేక్ లను, ఆరు రూట్ల లో ఆరుగురు రూట్ ఆఫీసర్లు శివకుమార్, బుచ్చయ్య, సురేందర్, సిహెచ్ మనీలా, శంకరయ్య, రమేష్ లను నియమించినట్లు జిల్లా ఎన్నికల ఉప అధికారి, ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు.శనివారం ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి అధికారులు సామాగ్రిని అందించి ప్రత్యేక బస్సులలో కేంద్రాలకు తరలించారు. ఆమనగల్లు కేంద్రాన్ని కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి సందర్శించి విధులలో అధికారులు,సిబ్బందితో సమావేశమై ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.



కార్యక్రమంలో ఏడిఏ శోభారాణి, తహసిల్దార్ మహమ్మద్ ఫయీమ్ ఖాద్రి , ఎంఈఓ పాండు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గుఱ్ఱంపల్లి గ్రామ సర్పంచ్‌గా అత్యధిక మెజారిటీతో ఈరని జంగయ్య గెలుపు

▶▶ ప్రత్యర్థిని అదరగొట్టిన సర్పంచ్ జంగయ్య ▶▶ 6 వార్డులను కైవశం
▶▶ షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న ఆశీస్సులతో చక్రంతిప్పిన సర్పంచ్ ఈ రని జంగయ్య ▶▶ ఎమ్మెల్యే శంకరన్న కు గ్రామ పెద్దలు, కార్యకర్తలతో సన్మానం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:12): మండల పరిధిలోని గుఱ్ఱం పల్లి లో సర్పంచ్ ఎన్నికలలో చక్రం తిప్పిన సర్పంచ్ జంగయ్య. గ్రామములో 8 వార్డులకు గాను 6 వార్డులను కైవశం చేసుకొన్నారు. 1 వార్డు సభ్యులు కే బుచ్చయ్య, 2. వార్డు సభ్యులు శ్రీమతి బుసం సునీత రమేశ్, 3 వార్డు సభ్యులు సుండు నీలమ్మ, 4 వార్డు సభ్యులు మల్కుని రజనీకాంత్, 6 వార్డు సభ్యులు మామిడి పల్లి నర్సింలు, 7 వార్డు సభ్యులు గా జిల్లెళ్ళ బిమయ్య లు కాగా అవలి పార్టీ గ్రామ వార్డు సభ్యులు గా 5 వార్డు సభ్యులు సి కే. మంజుల, 8 వార్డు సభ్యులు గా ఎలికట్టే యాదమ్మ లు గెలుపొందింది అని తెలిపారు. ఈ రోజు ఉదయం స్థానిక ఎమ్మెల్యే శంకరన్న కు కాంగ్రెస్ పార్టీ బల పర్చిన సర్పంచ్, వార్డు సభ్యులు తో కలసి వెళ్లి ఎమ్మెల్యే శంకరన్న కు ఘనంగా సన్మానం చేసినట్టు సర్పంచ్ జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఇంద్రా నగర్ మాజీఎం పి టి సి బండి గోపాల్చిన్న చెన్నయ్య, ఈ రని గోపాల్, బండి మాణిక్ ప్రబు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మరియు వార్డు సభ్యులు మామిడి పల్లి నర్సింలు, బసం శెట్టి రమేశ్, చిన్న రమేశ్, చిన్న కూర్వ శేకర్, పి. గణేశ్, వేణు గౌడ్, పి. యాదయ్య, కే. శ్రీనివాస్, గూడూరు సురేందర్ రెడ్డి, ఎస్. శ్రీకాంత్, ఉపసర్పంచ్ రజనీకాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బైరం పల్లి మల్లేశ్, సుండూ కృష్ణయ్య, పి కే. సురేశ్, ఎస్. శ్రీకాంత్, ఎస్. మల్లేశ్, ఎం. నవీన్ గౌడ్, పి. యాదయ్య లు తదితరులు ఎమ్మెల్యే శంకరన్న ను సన్మానించారు.

## 25 బస్తీలను ఉమ్మడిగా ఉంచండి.. డివిజన్‌గా ఏర్పాటు చేయండి

– ఎస్పీఆర్‌హిల్స్ డివిజన్ సాధన సమితి డిమాండ్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. పాలనాపరమైన సౌకర్యం మేరకు తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్విభజన కారణంగా ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం వేగవంతం అవుతుందని మాకు సంతోషం కలుగుతుంది కాని బస్తీలను విడదీసి ఏర్పాటు చేయనున్న డివిజన్ల ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతారో స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు ఆలోచన చేయడం లేదని ఎస్పీఆర్‌హిల్స్ డివిజన్ సాధన సమితి నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎస్పీఆర్‌హిల్స్ కూడలిలోని రెండు బొమ్మల వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 102 డివిజన్‌గా ఉన్న రహ్మత్‌నగర్‌ను విభజించి రహ్మత్‌నగర్ 211 అలాగే 212 వార్డుగా కార్మికనగర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రతిపాదనలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇందుకు కారణం గత 40 సంవత్సరాలుగా ఉమ్మడి కుటుంబముగా ఉన్న ఎస్పీఆర్‌హిల్స్ 25 బస్తీల ప్రజలు మూడు ముక్కలుగా విడిపోవడం.

# శామీర్‌పేట్‌లోని జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలను సందర్శించిన బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు సరిత

**సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః** శామీర్‌పేట్‌లోని మహాత్మా జ్యోతిబా ఫూలే బి.సి.వెల్ఫేర్ గురుకుల పాఠశాలలను శనివారం బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు సరిత సందర్శించారు. హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శామీర్‌పేట్ బ్రాంచ్‌లో సుమారు 1200 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు గుర్తించారు. పాఠశాలలో పిల్లల సంఖ్యకు తగినంత వాష్‌రూములు లేవని,ఉన్న వాటికి తలుపులు కూడా లేకపోవడంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నట్లు కమీషన్ దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావడంలేదని,కొందరు ఉపాధ్యాయులు పిల్లలపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని,పిల్లలు కమీషన్ సభ్యురాలి దృష్టికి తీసుకువచ్చారు. స్కూల్ ఇన్‌ఛార్జి నిర్లక్ష్యంవల్లనే ఈ సమస్యలు తలెత్తుతున్నాయని పిల్లలు ఆవేదనను వ్యక్తంచేశారు. పిల్లలు తెలిపిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడిన సరిత, వారం రోజుల్లో అన్ని సమస్యలను సరిదిద్ది విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె ఆదేశించారు. నీటి సమస్య కారణంగా పలువురు పిల్లలకు చర్మ సంబంధిత దురదలు, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లు గమనించిన ఆమె, వెంటనే పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు అధికారులు తక్షణమే స్పందించి, పిల్లల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని ఆమె స్పష్టంచేశారు. పిల్లలపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రస్తుతం పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్న నేపథ్యంలో యాజమాన్యం వెంటనే భవనానికి మరమ్మతు పనులు చేపట్టి తగిన సౌకర్యాలు మెరుగుపర్చాలని ఆమె సూచించారు.



# పంచాయతీ ఎన్నికల వ్యయం ఏది?

- పోలింగ్ జరిగి మూడు రోజులైన అధికారుల్లో ఉలుకు లేదు, పలుకు లేదు
- వేలల్లో ఖర్చులు పెట్టి అప్పుల పాలైతున్న కార్యదర్శులు

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వాహణ ఖర్చు పంచాయతి కార్యదర్శుల మెడకు చుట్టుకుంటుంది. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ పెద్దేముల్, తాండూరు, బషీరాబాద్, యాలాల మండలాల్లో తొలి విడుగ పంచాయతి ఎన్నికలు ఈ నెల 11న సాయంత్రం వరకు ముగిశాయి. గత నెల 27 నుండి విడుతల వారిగ పంచాయతీ నామినేషన్ల స్వీకరణ కొనసాగింది. క్లష్టల వారిగ పంచాయతీల వార్డు, సర్పంచ్ స్థానాలకు నామ పత్రాలు స్వీకరించేందుకు వచ్చిన ఎన్నికల సిబ్బందికి, ఎన్నికల పోలింగ్‌లో టేబుల్, భోజనం, టెంటులతో పాటు ఇతర ఖర్చులకు తోటి పంచాయతి కార్యదర్శులకు, సిబ్బందికి భోజనం, టెంటుల వంటి కోసం సంబందిత కార్యదర్శులు సుమారు ఓ పంచాయతీకి రూ.20 వేల నుండి రూ.30 వేలకు పైగ ఖర్చు పెట్టినట్లు తెలస్తుంది. కాని ఇంత వరకు సంబందిత అధికారులు ఎన్నికల వ్యయం నేటికి అందచేయడం లేదని సమాచారం. ఇప్పటికే ఏడాదికి పైగ చేసిన ఖర్చులకు ప్రభుత్వం నుండి బిల్లులు రాక సతమతమవుతున్న, వారికి తాజాగ నిర్వహిస్తున్న పంచాయతీ ఎన్నికల ఖర్చులు తలనోప్పిగ మారాయి. ఎన్నికల విధులు నిర్వహించే ఆర్వో, పీఓ, ఏపీఓలకు రోజు వారి ఖర్చులు లెక్క కట్టి కండ్ల ముందే ఇస్తుండగా ,అన్ని తామై పంచాయతీ ఎన్నికల నిర్వాహణ చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం, సంబందిత అధికారులు నయా పైస ఇవ్వక పోగా జేబుల నుండి ఖర్చు చేయాలని అధికారుల ఆదేశాలు వారికి కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎన్నికల పోలింగ్ సమయంలో టెంట్, కుర్చిలు, భోజనంతో ఇతర ఖర్చుల సామాగ్రికి వస్తువులు ఇచ్చిన వ్యాపారస్థులు డబ్బులు కోసం ప్రతి నిత్యం చూస్తున్నారు. తొలి విడుత పంచాయతి ఎన్నికలు ముగిసిన నేటి వరకు సంబందిత అధికారులు ఎన్నికల ఖర్చులు అందచేయక పోవడంతో కార్యదర్శులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. పెద్దేముల్ మండలంలో ఈ నెల 11న తొలి విడుతలో పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. పోలింగ్ రోజున కేంద్రం ఆవరణలో ఓటర్ల సౌకర్యార్థం టెంటు, నీటి వసతితో పాటు పోలింగ్ సమయంలో వచ్చిన అధికారులకు భోజనంతో పాటు ఇతర ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వాటికి కూడ ఖర్చులు పంచాయతీ కార్యదర్శులే భరించారు.ఇందుకు అధికార యంత్రాంగం నేటి వరకు నిధులు విడుదల చేయలేదు. గతంలో ఎన్నికల సమయంలో రెండు రోజుల ముందే ఎన్నికల నిర్వాహణ ఖర్చులు చెల్లించేదని, ప్రస్తుతం అధికార యంత్రాగం సమయానికి చెల్లించక పోవడంతో పంచాయతి కార్యదర్శులు పలు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలస్తుంది.పెద్దేముల్ మండలంలో నెల 11న పంచాయతి పోలింగ్ పూర్తి అయిన నేటి వరకు ఏలాంటి ఖర్చులు చెల్లించక పోవడంతో ఉన్నతాధికారులు స్పందించి త్వరల్లో ఎన్నిక లసమయంలో పెట్టిన ఖర్చులు విడుదల చేయాలని కార్యదర్శులు కోరుతున్నారు.గత సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి అయిన సుమారు రెండు సంవత్సరాల నుండి నిధులు రాక, అప్పులు సప్పులు చేసి గ్రామ పంచాయతీల ఆలన పాలన చూసుకోవడం జరిగిందని తెలస్తుంది.



పెద్దేముల్‌లో గ్రామ పంచాయతి ఎన్నికల పోలింగ్ రోజు ఏర్పాటు చేసిన కుర్చీలు, టేబుల్స్

**బూత్‌కు రూ.500 లు నిధులు విడుదల**
**: ఎంపీడీఓ రతన్‌సింగ్**

గ్రామ పంచాయతి ఎన్నికల్లో ప్రభుత్వం ఓ బూత్‌కు రూ.500ల చోప్పున పెద్దేముల్ మండలానికి రూ.లక్ష 36 వేల నిధులు, పుడ్ కోసం మంజురు చేసిందని పెద్దేముల్ ఎంపీడీఓ తెలియచేశారు. ఈ నిధులు తీసుకోవాలని పంచాయతి కార్యదర్శులకు అడుగగ పంచాయతి ఎన్నికల్లో ఎక్కువ డబ్బులు ఖర్చు అయినందున వారు తీసుకోవడం లేదని,ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో
# బీఆర్ఎస్ నాయకులు చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు కాండువ వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 13)ః**

పెద్దేముల్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కమ్యూనిష్టు పార్టీ అధ్యక్షుడు మినావత్ రవి నాయక్, దారుణివాగు తండా యూత్ ప్రసిడెంట్ రవిలు శనివారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సమక్ష్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మినావత్ రవి నాయక్, రవిలకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి కాండువ వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను చూసి పార్టీలో చేరడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేష్, మాజీ ఉప సర్పంచ్ రాంచెందర్, వెంకట్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# పెద్దేముల్ ఉప సర్పంచ్‌గా డీవై. ప్రసాద్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 13)ః** పెద్దేముల్ గ్రామ పంచాయతీ నూతన ఉప సర్పంచ్‌గా డీవై. ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ నెల 11న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో డీవై. ప్రసాద్ వార్డు సభ్యుడిగా పోటి చేసి గెలుపోందాడు. దీంతో సర్పంచ్ డీవై. నర్సిములుతో పాటు వార్డు సభ్యులు కలసి గ్రామ పంచాయతి సభ్యుల సమక్ష్యంలో డీవై. ప్రసాద్‌ను ఉప సర్పంచ్‌గా ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. డీవై. ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీలో సుమారు 15 ఏండ్ల పాటు పార్టీ కోసం పోరాడారు. గ్రామ కమిటి అధ్యక్షుడిగా పనిచేశాడు. పార్టీకి చేసిన ఫలితం నేటితో దక్కిందని ప్రసాద్ తెలియచేశారు.



పెద్దేముల్ ఉప సర్పంచ్ ప్రసాద్

# పాషాపూర్‌లో ఘర్షణ... ఇరువర్గాలపై కేసు... రెవెన్యూ అధికారుల ముందు బైండోవర్

- శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు
- రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 13)ః**

పెద్దేముల్ మండల పాషాపూర్‌తండాలో ఇరు వర్గాలు మధ్య ఘర్షణకు చోటుచేసుకోవడంతో అధికాస్త ఘర్షణంగా మారింది. శుక్రవారం రాత్రి ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో పోలీసులు ఇరువు రిపై కేసులు నమోదు చేశారు. ఎస్ఐ శంకర్ తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల పాషాపూర్ తం డాల్లో రాజకీయ కక్షలతో ఇరు వర్గాల మధ్య వివాదం చోటుచేసుకోని ఘర్షణ జరిగింది .దీంతో ఇరు వర్గాల వారు దాడులు చేసుకున్నారు.శనివారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్లో ఒరకిపై ఒకరు పిర్యాదు చేసుకో వడంతో రెండు వర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు.పోలీసులు ఇరు వర్గాల ప్రజలను పలపించి తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, పెద్దేముల్ ఎస్ఐ శంకర్ సమక్ష్యంలో శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఇరు వర్గాల వారికి చట్టం గురించి రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అవగాహణ కల్పించారు.

చట్టపరమైన సూచనలు చేశారు.మును ముందు ఎవరైన ఘర్షణలకు పాల్పడరాదని హెచ్చరించారు. ముందస్తు చర్యల కింద ఇరు వర్గాల వారిని రెవెన్యూ అధికారుల ముందు బైండోవర్ చేశారు.నిబంధనలు ఉల్లంగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేశారు.శాంతి భద్రతలకు విఘూతం కలిగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో ఇరు వర్గాలతో మాట్లాడుతున్న రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి